


⊕ బుచ్చిలో వేగోరె వుత్సవం
⊕ సమ్మెలో లేని మైకామైన్లు-ఉపముఖ్యమంత్రి హర్షం
⊕ కోవూరు సమితిలో 777 పట్టాలు
⊕ తెడ్డుపాడులో ఎలక్షణ్ మంటలు?
⊕ వెంకటాచలం టీచర్ల పిర్యాదు
⊕ త్రోసివేయబడిన రెండు నేరాలు
⊕ పల్లెల్లోని ప్రతిరోడ్డూ ఇంతే!

### బుచ్చి వుత్సవం

సమయం 11 వ తేది రాత్రి 8 గంటలు. ఊళ్ళో విద్యుత్తు కన్నుమూసింది. పెట్రో మాక్స్ కాంతులు జిగేల్ మన్నవి. బుచ్చి పౌరులు ఆనందోత్సాహాలతో పరవళ్ళు త్రొక్కారు. స్వగ్రామస్థుడు జి. ప. అధ్యక్షుడు రావడం వారి ఆనందానికి కారణమైంది.

బ్రహ్మాండంగా ఊరేగింపు ఊరిబయట నుండి బయలుదేరింది. వందలకొలది పూల మాలలు నాయకుని కంఠసీమలను ఒక క్షణం కౌగలించుకొని మరుక్షణం ఊరి పైన బడ్డాయి. బాణాసంచా కాల్పులతో చెవులు తూట్లుపడ్డాయి.


ఇది జి. ప. చైర్మెన్ శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి, వైస్‌చైర్మెన్ శ్రీ బి. వరంధామరెడ్డి, సమితి అధ్యక్షులు శ్రీ మేనకూరు బాలకృష్ణారెడ్డి గార లకు బుచ్చి పౌరులు స్వాగతమిచ్చినప్పటి దృశ్యం. వుదయిదుబ్బున రాత్రి 10-30 గంటలదాకా జీవు తిరిగింది. పంచాయితీని, సమితిని, కడకు జి. ప. ను పట్టుకున్న మేనకూరువారి గొప్పలే ఆ తరుణంలో వినోబడిన్నా. ఇంతటి వుత్సాహవాతావరణం బుచ్చిలో యీమధ్య కనపడలేదు.

నలభై ఏళ్ళనాడు కాబోలు, శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు జిల్లా బోర్డు అధ్యక్షులయ్యారు- నామినేషన్ ద్వారా ననుకుంటాను. ఇప్పుడు గోపాలకృష్ణారెడ్డి ఎన్నికైనాడు. బుచ్చి గ్రామం నిర్మాణమైన శుభలగ్నమేమోకాని, ఈ గ్రామస్తు లెవరో ఒకరు ఎప్పుడూ వున్నత స్థానంలో వుంటుంటారు.

' ' '

సమితి అధ్యక్షుడుగా ఎన్నికైనతర్వాత శ్రీ మేనకూరు బాలకృష్ణారెడ్డి మొన్న 3వ తేదీ జరిగిన వుద్యోగుల సమావేశానికి మొదటిసారిగా అధ్యక్షత వహించారు. ఉపాధ్యక్షుడు శ్రీ పోలంరెడ్డి చెందురామ

—కొరవ 10 వ పేజీలో




### ★ జనాధికార సమితులట! ★★ ఇస్కాన్‌ద్వారా ఉమ్మంబా విశ్వవిద్యాలయానికి ★★★ నెల్లూరు రోడ్లు—కొన్ని భావాలు, సూచనలు—అవీ, ఇవీ

జనసంఘంవారు ఇప్పుడు కొత్తరాగం ఎత్తుకున్నారు. జనాధికార సమితట! ఎంత హాస్యాస్పదమైన పేరు! ఈ దేశంలో జనానికి, ప్రత్యేకించి సామాన్య జనానికి ఎప్పుడైనా ఏమైనా అధికారాలున్నాయా- బ్రిటీష్ పాలనా కాలంలో ఎలక్షన్లు లేనప్పుడు (లేదా కొన్ని రాష్ట్రాల్లో మధ్యలో నే మధ్యంతర ఎన్నికలు జరిగినప్పుడో, లేదా ఆ ఎలక్షన్లని, ఈ ఎలక్షన్లని పంచాయతీలని, మున్సిపాలిటీలని దిల్లీరమ్మంటూ ఎలక్షన్లు జరిగినప్పుడు) గ్రామాల్లో కనిపించేవాళ్ళ దగ్గరకొచ్చి ఓట్లు వేసేట్లు చేసుకోవడం వాళ్ళ రాజకీయ రాయబారం నెత్తికెక్కించుకోవడం మినహా ఈ దేశ జనానికి, ముఖ్యంగా అల్ప సామాన్య జనానికి ఇంకేమి అధికారాలున్నాయి గనుక?

ఒకప్పుడు కమ్యూనిస్టులు పౌర హక్కుల సంఘాలను పూరేగారు, ఇప్పుడు ఆర్. ఎస్. ఎస్. ను నిషేధించాలనే దారగాను ... జనసంఘంవాళ్ళు జనాధికార సమితులంటున్నారు. ఊరూరా సభలు గీతలుపెట్టి జనగవేషమువుగా తమ పునికిని చాటుకుంటున్నారు. ఇట్లా తయారవుతున్నాయి మన పార్టీలు. తమ మనుగడ కోసం, తమ పదవుల కోసం ప్రాణాల్ని ప్రాణుల్ని ఫణంపెట్టుకునేందుకు మన పార్టీలు ఎన్నిపేరాలైనా వేస్తున్నాయి. ఈ దేశంలో జనమాత్రం చైతన్యరహితంగా, అయుత్సుకృతంగా, 'అధికార' రహితంగా పడివున్నారు. అందుకనే పౌరకవిగాసం చేసినట్టు- ఈ దేశంలో శాస్త్రవేత్త లేమా కానీ 'శాసనకర్తలు' అనుకునే శాశికుల కక్షలై అధికారాలను చెలాయిస్తున్నారు, తమ అధికారాలను దుర్వినియోగం చేస్తు

—కొరవ 11 వ పేజీలో

# ఒంగోలులో ఇండ్ల కరవు!

## ప్రభుత్వోద్యోగులు ఆఫీసుల్లో మకాం!

### సంతనూతలపాడు సర్‌పంచ్‌కేసు త్రోసివేత

ఒంగోలు జిల్లా కేంద్రమైన తర్వాత ఇండ్లకరవు తీవ్రాతితీవ్రమైపోయింది. మరీ ప్రభుత్వోద్యోగుల బాధ వర్ణనాతీతం. అద్దె ఇల్లు కావాలంటే కలిన అద్దె నూరు రూపాయలు! ఎంత మంది ఇంతబాడుగ పెట్టి ఇండ్లు తీసుకోగలుగుతారు? ఇంత బాడుగ పెట్టినా ఇండ్లు దొరుకుతాయా అంటే, అదీ లేదు. అందువల్ల వివిధ శాఖలలో వుద్యోగులుగా నియమింపబడినవారు, ఆయా ఆఫీసుల్లోనే కాపురాలుపెట్టి కాలం గడుపుతున్నారు. కలెక్టరాఫీసు, తాలూకాఫీసు- ఒక్కటేమిటి అన్ని ఆఫీసులూ వుద్యోగుల బసలే!

మొట్టమొదటగా ఇండ్లకొరత తీరందే ఏ వుద్యోగీ వుండలేడు; ఏ ఆఫీసులోనూ పనిజరగదు. ప్రయివేటు వ్యక్తులైనా ఇండ్లు కట్టించడం లాభసాటి వ్యాపారంగా వుంటుంది.

### సంతనూతలపాడు కేసు త్రోసివేత

సంతనూతలపాడు సర్‌పంచ్ చెరుకూరి భక్తవత్సలం, జాగర్లమూడి నాగయ్య, చెరుకూరి కృష్ణస్వామి, చెరుకూరు వెంకటస్వామి, షేక్ అల్లా బక్షు, కొప్పోలు వెంకటేశ్వర్లు, చెరుకూరి నరసింహం, బత్తుల చినవెంకటస్వామిగారల మీద: నదరు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు పెట్టిన కేసును ఒంగోలు అడిషనల్ సబ్‌జడ్జిగారు విచారించి, కేసు అబద్ధమని అభిప్రాయపడుతూ, త్రోసివేస్తూ తీర్పుచెప్పారు. ఒంగోలు తాలూకాలో సంచలనం కల్గించిన కేసు ఇది.

సర్‌పంచ్ తనను చంపటు వాయించగా, తన రెండువళ్ళు పూడిపోయాయని, తక్కిన ముద్దాయిలందరుకూడా తనను కొట్టారని ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ ఎం. ఎల్. ప్రసాద్ ఆరోపణల సారాంశం.

ఒకటవ ముద్దాయి శ్రీ భక్తవత్సలం నేరం జరిగిన సమయంలో, తన సేద్యగాడి క్రిమినల్ కేసు సందర్భంలో ఒంగోలు జుడిషియల్ సెకండ్‌క్లాస్ మేజస్ట్రేటు కోర్టులో వుండినాడని; రెండవ ముద్దాయికి ఈ కేసుతో సంబంధంలేదని; మూడవ ముద్దాయి నేరం జరిగినప్పుడు 16-11-68 26-12-68 మధ్య కావలిలోని డాక్టరు పి. భాస్కరరెడ్డి వద్ద చికిత్స పొందుతున్నాడనే వాదాలను న్యాయమూర్తి నమ్మారు. 1954 నుండి 1970 వరకు రేవర్తి తాలూకా వేమూరు సర్‌పంచ్‌గా వుండిన శ్రీ నట్టా వీరరాఘవయ్య ఈ కేసులో సాక్ష్యం

—కొరవ 11 వ పేజీలో



శ్రీ ఎం. రామన్న

శ్రీ మాదాని సోమప్పగారి కుటుంబం వ్యాపార, పారిశ్రామిక, వ్యవసాయ రంగాలలోనేకాదు; ప్రజాసేవారంగంలో కూడా ముందడుగువేసింది. చేనేత నేతలు వీరు; ఐ. ఆర్. 8 అలిండియారికార్డు సృష్టించినవారూ వీరే; ఎం. శి. బ్రదర్స్ వ్యాపారసంస్థ విషయం మనకు తెలుసు. ఇప్పుడు సమితిరాజ్యంకూడా వీరిదేఅయింది.

ఎమ్మిగనూరు పంచాయితీసమితి అధ్యక్షుడే శ్రీ ఎం. రామన్న; సోమప్పగారి సోదరులు.

దిట్టమైన కట్టడాలు: గ్రామ ప్రాంతం-1




పశువులకు కూడ వసతిగల కొట్టములు కావాలి

శంకర్ సిమెంట్

పర్వతంలాంటి శాశ్వతమైన నిర్మాణానికి సాటి
ఐ.ఎస్.ఐ ప్రమాణ చిహ్నంచే పూచీ ఇవ్వబడింది.

ఇండియా సిమెంట్స్ లిమిటెడ్, ధన్ బిల్డింగ్, మద్రాసు-2
23 ఏండ్ల పైబడి పేరు పొందినది — ఇంకను విస్తరిల్లుచున్నది.
ఉచిత సాంకేతిక సలహాలకు ఈ క్రిందివారికి వ్రాయండి: సిమెంట్ సర్వీస్ బ్యూరో, 'దిగ్‌గేన్', మద్రాసు-18

FDSIC-1446TE

# *** లోకవృత్తం ***

(3 వ పేజీ తరువాయి)

షులు, క్రిమినాశక పదార్థాలువాడితే, అవి భూమినుండి సముద్రాలకువస్తే, సముద్ర గర్భంలో వుండే అమూల్యమైన ఆహారాలు మానవాళికి దూరమైపోతవని గొప్ప బ్రిటిష్ సైంటిఫిక్ రచయిత రిచీ కాల్డర్ ఆ సభలోనే చెప్పినాడు.

ఇదిట్లావుంటే, దరిమిలా అదే సమయంలో మరొకదేశంలో ఒక పరిశోధనా గారంలో ఒక సరికొత్త పద్ధతిని పంట పండించడానికి కనిపెట్టినారు. ఆ దేశం పేరు స్వీడెన్. సైంటిస్టులు కొందరు కలిసి కనిపెట్టిన ఈ మూలాధారపు బీజంద్వారా పుష్కలంగా పంట పండుతుంది.

కొరానా లోగడ కనిపెట్టిన బీజంతో సమానమైన ప్రాముఖ్యంగలదిగా పై పరిశోధనా ఫలితాన్ని పరిశీలకులు పరిగణిస్తున్నారు.

కొన్నిరకాల పంటలనుకలిపి పైప్రయోగం చేశారు. ఈ ప్రయోగం సఫలమైతే ఇక తిండికి కొదువలేదా?

ఆహారానికి ఆదాయానికి లంకెవుండదా? సౌఖ్యాలకు, ఇతరవసతులకు ఆదాయం అవసరంగాని, గాలి - నీరు వలెనె తిండి అందరికి లభ్యమైపోతుందా?

అట్లాజరిగితే- అందులోనుండి ఉత్పన్న మయ్యే సమస్యలు ఎన్నిరాబోతవో? ఎన్ని వచ్చినా రానియండి, ఎదిరిస్తాం. మొదట తిండికి తిప్పలుండవుగదా! పుష్టిగా తిని ఎదిరిస్తాం, పదండి.

. . .

తిండికి లోటు లేని దేశం అమెరికా. నూటికి పదహారుశాతం పండించేదానిలో అంతా హాయిగా భోంచేస్తారు, పై దేశాలకూ పంపుతారు. అక్కడ హక్కుల విషయమై పోరాటం ఎక్కువ. ఆదాయం తక్కువగా వుండే పేదలకు ముఖ్యంగా నీగ్రోలకు అధికంగా ఆదాయం కల్పించాలని ప్రయత్నం జరుగుతున్నది. నీగ్రోల పోరాటం ముఖ్యంగా హక్కులకోసం, సమానత్వం కోసం.

ఈ సమానత్వానికి దూరంగా అమెరికాలో మహిళలందర్నీకూడా వుంచినసంగతి మనమెరుగం. సులభంగా విడాకులు పొందగల దేశంలో మహిళలకు అసమానత్వం వున్నదని ఎట్లా ఊహించగలం? కాని, వాస్తవంగా అమెరికన్ మహిళలు శాసన రీత్యా మగవారికంటె తక్కువగానే వుండినారు. ఇన్నాళ్ళు ఎందుకిట్లా వుండినారో తెలియదు.

ఆగస్టు తొమ్మిదవతేదీన వాషింగ్టన్‌లో ఒక చరణ్‌సింగ్ ఉత్పన్నమయ్యేసరికి, అమెరికన్ మహిళాలోకం మేల్కొన్నది. డెమొక్రటిక్‌పార్టీ పాలసీ కమిటీకి చెందిన డాక్టర్ ఎడ్గార్ అన్నాడు: "ఆడది అమెరికా ప్రెసిడెంట్ అయితే కెన్నెడీనెదిరించిన సమస్యలపట్ల అంత ధైర్యంగా వర్తించునా? వర్తించదు, వర్తించలేదు. కారణం- శారీరకంగా ఒకదశ వచ్చినపుడు స్త్రీ చపలంగా వుంటుంది." దానితో గాలిదుమారం రేగింది. అమెరికన్ చరణ్ సింగ్‌కు ఆ కమిటీనుండి స్వస్తివాచకం పాడినారు.

మర్నాడు అమెరికన్ లోక్‌సభలో మహిళా విమోచనోద్యమ శంఖారావం వినిపించింది. శాసనరీత్యా స్త్రీపురుషుల మధ్యగల భేదం అంతరించింది. అందు కనుగుణమైనసవరణ ఆమోదంపొందింది.

ఆ లోగానే స్వాతంత్ర్యదివ్యం వద్దకు వెళ్ళి మహిళలకు సమానహక్కులు లేని కాపున ఈ దివ్యానిర్థమేమిటి అని గగ్గోలు చేస్తూ మహిళా విమోచనోద్యమ కార్యకర్తలు ఆందోళన సాగించారు.

మహిళాభ్యుదయంలో కొన్ని పాశ్చాత్యదేశాలకంటే వర్తమాన రాజ్యాలలో ముం

పడుగులు పడినవి.

. . .

అందులోనేనాడు, ఇంకా అనేక విషయాలలో ఒక ప్రాచ్యదేశం అభివృద్ధిలో వున్నది. దానిపేరే జపాన్.

చైనా పెద్దగాపెరిగి ప్రమాదకరంగా సంభవించవచ్చునని అంతా అనుకున్నారు గాని ఆ కీర్తి జపానుకే దక్కుతుందని కొందరు పరిశీలకులిప్పుడు భావిస్తున్నారు.

ఒక పరిశీలన ప్రకారంగా వ్యక్తి ఉత్పత్తిలో జపాన్ రష్యాను మించిపోతుంది- ఈ సంవత్సరాంతానికి. 2000 సంవత్సరం వచ్చేసరికి, అత్యున్నతస్థాయిలోని పాశ్చాత్యదేశాలను మించిపోతుంది.

ప్రస్తుతం అమెరికాకంటే రెండురెట్లు వేగంగా జపాన్ ఉత్పత్తి పెరిగి పెరుగుతున్నది. క్రమంగా పసిఫిక్ ప్రాంతంలోని ముప్పైకోట్ల జనాలను, తాగోళికంగా కదల్చకుండా, జపాన్ తన పెద్ద ఆర్థిక రాజ్యంలో పెనవేసుకుంటుంది.

జపాన్ ఒక అగ్రరాజ్యం అయ్యే అవకాశం పూర్తిగా వున్నది. అణుశక్తి నిర్మాణంపట్ల, విదేశీనీతిలో జపాన్ త్వరలో మారిపోతుంది. ఏ పనికైనా జపాన్‌లో సమర్థులున్నారు.

పెరిగే ఉత్పత్తి మూల్యంలో మూడవ భాగాన్ని జపాన్ పొదుపుచేసి పెట్టుబడికి వినియోగిస్తున్నది. ఇది సామాన్యమైనపని కాదు.

ఈ-చూస్తుంటే 1975 లోగా ప్రతి సంవత్సరం చిన్నసైజు అణుశస్త్రాలను వేలకు వేలుగా జపాన్ తయారు చేయగలదు.

పై సంగతులన్నీ కాన్ అనే జర్మన్ వ్రాసిన ఒక గ్రంథం ద్వారా తెలిసినవి.

దీనిగురించేమంటారు? క్రమేణ కీ-ఒక్కొకటి- సైన్సు- ఉత్సాహం- దేశ కీకలెన్ని పెరుగుతుంది. చిన్నదేశం పెద్దదవుతుంది. పెద్దదేశం మరింత పెద్దదవుతుంది.

---

ఇది విన్నారా?

రేడియో సిలోన్ కేంద్రంద్వారా విన్పించే తమిళ, మలయాళ రికార్డుసంగీతం క్రమంగా తగ్గించివేస్తారట. ఒక్క సంవత్సరంలోగా పూర్తిగా రద్దుచేస్తారట. కారణం సదరు సంగీతం ద్రవిడ మున్నేత్రకజగం పాలసీని వ్యాప్తిచేస్తున్నదట! మలయాళం సంగీతంకూడానా?

---


## వరి పైరు నాటే ముందు, కలుపు తీసే ముందు సుఫల ఎరువు వాడండి

## 15:15:15, 18:18:9 మరియు 20:20:0.

మీ వరి పంటకు కావాల్సిన సత్తువ పదార్థాలన్నీ సుఫల ఎరువులో ఉన్నాయి. మీపైరు బాగా ఎదుగుతుంది. సుఫల అన్ని పంటలకు పనికొస్తుంది. ఏ పొలానికైనా వాడొచ్చు. ఇదిగో చూడండి సుఫల వల్ల కలిగే యింకా కొన్ని లాభాలు.

సుఫల ఎరువులో సారం బాగా ఉంది. ఖర్చు తక్కువ. నింపతేయటం తేలిక.

సుఫల పోలిథీన్ తొడుగు వేసిన గోనె సంచుల్లో వస్తుంది. గనక చెమ్మపీల్చదు. గడ్డకట్టదు.




పూసకట్టుగా రంగువేసి ఉంటుంది గనక తేలిగ్గా పోల్చుకోవచ్చు. కల్తీ చేయడం చాలా కష్టం.

సుఫల 15 : 15 : 15 గులాబీ రంగులో
18 : 18 : 9 పసుపు రంగులో
20 : 20 : 0 యాదిర రంగులో

మాచేత నియమింపబడిన వ్యాపారస్తుల వద్ద ఆంధ్రప్రదేశ్ మంతటా దొరుకుతుంది.



సుఫల

ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
ట్రాంబే యూనిట్. ఏరియా ఆఫీస్ : 5-10-173, ఫతేమైదాన్ రోడ్, హైదరాబాద్.

mcm/h/


Edited, Printed and Published by N Sree Ramamurthy at the Zamin Ryot Press 170 Thipparajuvari Street Nellore (A. P)